క్లుప్తంగా

కార్మికులకు దుస్తులు పంపిణీ



కార్మికులకు దుస్తులు అందిస్తున్న సభ్యులు

కడెం: మండల కేంద్రంలో కడెం, కన్నాపూర్ గ్రామ పంచాయతీలకు చెందిన 12 మంది పారిశుధ్య కార్మికులకు శుక్రవారం 'చిన్నారి స్వచ్ఛంద సంస్థ' ఆధ్వర్యంలో సుమారు రూ.ఆరు వేల విలువైన దుస్తులు పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని సంస్థ చైర్మన్ పాల్ కరుణాక్ అన్నారు. ఈసందర్భంగా కార్మికులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, తదితరులు ఉన్నారు.

'ఏలేటి' ఫ్లెక్సీ దహనం



దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కడెం: మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీలో చేరిన మాజీ ఏఐసీసీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఫ్లెక్సీని కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. రెండుసార్లు ఓటమి పాలైనా ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ పదవి ఇచ్చి గుర్తింపు ఇచ్చిన పార్టీకి రాజీనామా చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో రఫీక్, వాజీద్, రాజు, బబ్లూ, రహీం, యాదగిరి, లక్ష్మణ్, మల్లేశ్, శ్రీనివాస్, రాజన్న, నర్సాగౌడ్, తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిర్మల్‌చైన్‌గేట్: విద్యుత్ తీగల మరమ్మతుల నేపథ్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని విశ్వనాథ్‌పేట, ఆదర్శనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రవి ఒక ప్రకటనలో తెలిపారు. గాజులపేట్, బంగల్‌పేట్, విశ్వనాథ్‌పేట్, వైఎస్సార్ కాలనీ, డాక్టర్స్ లేన్, సోఫీనగర్ ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

తానూరు మండలంలో..

తానూరు: భైంసా నుంచి తానూరుకు సరఫరా చేసే 33 కేవీ విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం ఆరు నుంచి 10 గంటల వరకు తానూరు మండలానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ జాదవ్ ప్రదీప్ తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న సర్పంచ్ మీరా

కుభీర్: మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం సర్పంచ్ మీరా ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మోహినొద్దీన్, ఎంపీటీసీ పోసానిబాయి, విజయ్, రాహుల్, ధర్మకిరణ్ తదితరులు ఉన్నారు.

బైక్ పైనుంచి పడి వ్యక్తికి గాయాలు



గాయపడ్డ బాధితుడు

ఖానాపూర్: ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడిన ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం మండలంలోని రాజూరా గ్రామానికి చెందిన గాజర్ల చిన్నబుచ్చన్న ద్విచక్ర వాహనంపై శుక్రవారం బీర్నంది పంచాయతీ పరిధిలోని రంగపేట వెళ్లి తిరుగుప్రయాణమయ్యాడు. ఈ క్రమంలో సత్తన్‌పల్లి శివారులో ద్విచక్రవాహనంపై నుంచి కిందపడటంతో స్వల్పంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అంబలిదాతకు సన్మానం



జనార్దన్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఖానాపూర్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కొన్నేళ్లుగా ఉచితంగా అంబలి పంపిణీ చేస్తున్న దాత పల్లికొండ జనార్దన్‌ను శుక్రవారం మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, పెంబి జెడ్పీటీసీ జానుబాయి సన్మానించారు. నిస్వార్థంగా అంబలి పంపిణీ చేస్తున్నందుకు అభినందించారు. ఆకుల శ్రీనివాస్, అమరవేణి నర్సాగౌడ్, సంతోశ్, లింగన్న, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



లక్ష్మణచాందా: పొట్టపెల్లిలో కేక్ కట్ చేస్తున్న నేతలు



నిర్మల్‌లోని జిల్లా ఆసుపత్రిలో..



జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకుల నివాళి



నివాళులర్పిస్తున్న ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

అంబేద్కర్‌కు నివాళి

జిల్లా వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భైంసాలోని ఏరియాస్పత్రి వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఏఎస్పీ కాంతిలాల్‌పాటిల్, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పి.రమాదేవి, రామారావ్‌పటేల్, కాంగ్రెస్ నాయకులు ఆనంద్‌రావుపటేల్ తదితరులు నివాళులర్పించారు. బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఏరియాస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. భైంసా కోర్టులో బార్ అసోసియేషన్ సభ్యులు నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ దేవేందర్‌రెడ్డి, ఆర్‌ఎంవో వేణుగోపాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. నిర్మల్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో, వెంకటాపూర్ కాలనీలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా కమిటీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నూనెల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి నివాళులర్పించారు. నిర్మల్‌లో బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్ నివాళులర్పించారు. అధికారులు, రాజకీయ పార్టీలు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



ఖానాపూర్‌లో..



కుంటాల మండలం కల్లూర్‌లో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



సోన్ మండలం న్యూవెల్మల్‌లో..



భైంసారూరల్: పెండ్‌పెల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు



భైంసాలో నివాళులర్పిస్తున్న ఏఎస్పీ కాంతిలాల్‌పాటిల్, నేతలు



తానూరు తహసీల్దార్ కార్యాలయంలో..



కడెం మండల కేంద్రంలో..



లోకేశ్వరంలో..



సారంగాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో



కుభీర్: పార్డి(బి)లో ఎంపీపీ లక్ష్మీబాయి నివాళి



విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న మామడ వీడీఏలు



నర్సాపూర్(జి): గొల్లమాడలో గ్రామస్తుల నివాళి



ముధోల్ మండల పరిషత్ కార్యాలయంలో..

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	10
వంకాయ	40
బెండకాయ	40
పచ్చిమిర్చి	50
కాకరకాయ	50
బీరకాయ	60
క్యారెట్	100
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	120
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	20

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : దసరా

నారాయణ: శాకుంతలం

గ్రామాభివృద్ధికి కృషి

కుంటాల: గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని సర్పంచ్ సమత పేర్కొన్నారు. శుక్రవారం కుంటాల గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులపై చర్చించారు. సమావేశంలో వార్డుసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర స్తంభం సరిచేశారు

సాక్షి ఎఫెక్ట్..



స్తంభం వద్ద లైన్ ఇన్‌స్పెక్టర్

కుభీర్: మండల కేంద్రంలో దొంతుల లింగన్న చేనులో విద్యుత్ స్తంభం వంగి ప్రమాదకరంగా మారింది. ఈనెల 14న సాక్షిలో వంగిన స్తంభం సరిచేయరూ అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన విద్యుత్తు అధికారులు లైన్ ఇన్‌స్పెక్టర్ అంజాగౌడ్, లైన్‌మెన్ తైమోర్ చేనులోకి వెళ్లి స్తంభం సరిచేశారు.

యువజన సంఘం సభ్యుల ర్యాలీ

- అంబేద్కర్ విగ్రహం వద్ద 132కిలోల కేక్ కట్ చేసి సంబురాలు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక మినీ ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహ ఆవరణంలో సందడి నెలకొంది. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన వీధుల గుండా నత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. 132వ జయంతి పురస్కరించుకొని దివ్యానగర్ రామాంజనేయ గణేశ్ మండలి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద 132 కిలోల కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మల్లేశ్ పలువురు మాట్లాడుతూ భారతీయులంతా అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో యస్ బేకరీ యజమాని సురేశ్, దళిత సంఘాల నాయకులు రామకృష్ణ, మణికంఠ, రమేశ్, భూమేశ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పట్టణ సీఐ మల్లేశ్



ర్యాలీలో నృత్యం చేస్తున్న నాయకులు

వేసవి దుక్కులతో బహుళ ప్రయోజనాలు

- నేలల్లో పెరగనున్న భూసారం
- అధిక దిగుబడులకు వ్యవసాయాధికారుల సూచనలు

లోకేశ్వరం: వేసవి ముందు భూముల్లో లోతు దుక్కులు దున్నించుకోవడం వలన అనేక లాభాలు ఉంటాయని లోకేశ్వరం మండల వ్యవసాయాధికారి గణేశ్ పేర్కొన్నారు. వచ్చే వానాకాలం(ఖరీఫ్)లో సాగు చేసే పంటలకు ఇప్పటినుంచే రైతులు భూములను సిద్ధం చేసుకుంటున్నారు. జొన్న సాగు చేసిన నేలల్లోనే జొన్న సొప్పను రొటవేటర్ చేసి దుక్కులను రైతులు ప్రారంభించారు. వేసవి ముందు లోతు దుక్కులతో పంటకు హాని కలిగించే నిద్రావస్థలో ఉన్న క్రిమికీటకాలు బయటకు వచ్చి ఎండకు చనిపోతాయి. అంతేకాక పక్షులు ఆహారంగా తీసుకుని క్రిమి కీటకాలను ఏరవేస్తాయి. లార్వా దశలోని పురుగులు చనిపోతాయి.



ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న రైతు

దుక్కితో సారవంతమైన మట్టి పైకి..

లోతుగా దుక్కిదున్నడం వలన భూమిలోపల ఉండిపోయిన సారవంతమైన మట్టి పైకి వచ్చి సమాంతరంగా మారుతుంది. దీంతో వర్షపు నీరు ఎక్కువగా నిలిచి భూమిలోని పోషకాలు కొట్టుకుపోకుండా ఉంటాయి. ప్రధానంగా దుంప పంటలు సాగు చేసే భూమిలో లోతు దుక్కులతో నేల వదులుగా మారుతుంది. దీంతో దుంప పెరిగేందుకు అవకాశం ఉంటుంది. లోతు దుక్కితో భూమిలోపల ఉండే గడ్డి విత్తనాలు పైకి వచ్చి సూర్యరశ్మికి ఎండిపోతాయి. దీంతో కలుపు సమస్య లేకుండా పోతుంది. ఎరువులు సమపాళ్లలో నేలకు అందుతాయి.

పంటవ్యర్థాలు సేంద్రియ ఎరువుగా ..

పంట వ్యర్థాలు భూమిలోపల కలిసిపోవడం వలన సేంద్రియ ఎరువుగా మారి భూసారం పెరుగుతుంది. లోతు దుక్కిని నీరు పెట్టిన తర్వాత చేయించాలి. నీరు పెట్టడం వలన భూమిలో ఉన్న గడ్డి విత్తనాలు మొలకెత్తుతాయి. దీంతో సగం కలుపు నివారణ జరుగుతుంది. పసుపు సాగు చేసేందుకు తప్పనిసరిగా లోతు దుక్కి చేపట్టాలని వ్యవసాయాధికారి వివరించారు.

అటెన్షన్ ప్లీజ్.. చెట్లకు శాపంగా స్తంభాల ఏర్పాటు



లోకేశ్వరం: లోకేశ్వరం-పంచగుడి రోడ్డుకు ఇరువైపులా అటవీశాఖ ఆధ్వర్యంలో నాటిన మొక్కలు చెట్లుగా మారి వాహనదారులకు ఆహ్లాదం పంచుతున్నాయి. విద్యుత్ అధికారుల అవగాహన లోపం ఈ చెట్లకు శాపంగా మారుతోంది. లోకేశ్వరం నుంచి ఓ రైస్‌మిల్లుకు కొత్తగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. విద్యుత్ తీగల కోసం పచ్చని చెట్లను నరికివేస్తున్నారు. విద్యుత్ అధికారులు చెట్లను నరికివేయకుండా స్తంభాలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: శివకుమార్, విద్యుత్ ఏఈ, లోకేశ్వరం, ఫోన్: 94408 11710

ప్రజల్ని చైతన్యపర్చేందుకే ఇంటింటికీ బీజేపీ

ఖానాపూర్: సీఎం కేసీఆర్ పాలనలో బీసీల అణచివేతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకే పల్లెపల్లెకు ఓబీసీ-ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం చేపట్టామని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధి కార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్ అన్నారు. ఈ నెల6న ప్రారంభమైన కార్యక్రమం శుక్రవారం ముగిసిందన్నారు. చివరిరోజు పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో గోస్కుల మల్లేశ్, సంతోశ్, లాండేరి కిషన్, గుడాల రాజన్న, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నర్సాగౌడ్

విగ్రహావిష్కరణకు తరలిన నేతలు

ఖానాపూర్: హైదరాబాద్‌లో శుక్రవారం ప్రభుత్వం ప్రారంభించిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండలానికి చెందిన నాయకులు ఎంపీడీవో మల్లేశ్ ఆధ్వర్యంలో బస్సుల్లో తరలివెల్లారు. టీజీవో జిల్లా అధ్యక్షులు శ్యాం నాయక్ జెండా ఊపి బస్సు ప్రారంభించారు. రాజేందర్, రాజగంగన్న, ఖలీల్, గంగాధర్, అశోక్, నవీన్, రాకేశ్, సంతోశ్, శంకర్, శ్రీహరి, త్రివేందర్ తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మండలవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అనంతరం ప్రజాప్రతినిదులు, అంబేద్కర్ సంఘం నాయకులు హైదరాబాద్‌లోని విగ్రహావిష్కరణకు తరలివెల్లారు. డీటీ తెలంగరావ్, శివయ్య, శ్రీనివాస్, భూమేశ్, కిషన్, శైలేందర్, గంగన్న తదితరులు ఉన్నారు.

కుంటాల: విగ్రహావిష్కరణకు పలువురు నేతలు ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రాజబాపు, ఉత్తం ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

సారంగపూర్: విగ్రహావిష్కరణకు మండలంలోని అన్ని పంచాయతీల నుంచి ఇద్దరు చొప్పున అంబేద్కర్ సంఘం, దళిత సంఘాల నేతలు ప్రత్యేక బస్సులో తరలివెళ్లారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు నాగయ్య, తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని ఆయా గ్రామాల్లోని నేతలు ఎంపీడీవో వనజ ఆధ్వర్యంలో వాహనాల్లో తరలివెళ్లారు.

మామడ: విగ్రహావిష్కరణకు ప్రత్యేక బస్సులో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తరలివెళ్లారు. ఎంపీడీవో రమేశ్, రాజన్న, లింగన్న, అశోక్, రత్నయ్య, రాజేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని ఆయా గ్రామాల దళిత నాయకులు, బీఆర్ఎస్ నాయకులు ప్రకాశ్, సురేశ్, యశ్వంత్, గంగాధర్, దీక్షిత్ హైదరాబాద్ వెళ్లారు.

లక్ష్మణచాంద నుంచి..

లక్ష్మణచాంద: విగ్రహావిష్కరణకు మండలంలోని అంబేద్కర్ సంఘ నాయకులు వాహనాల్లో తరలివెళ్లగా ఎంపీపీ పద్మ జెండా ఊపి ప్రారంభించారు. జెడ్పీటీసీ రాజేశ్వర్,ఎంపీడీవో మోహన్,ఎంపీవో నసీరుద్దీన్,బీఆర్ఎస్ రమేశ్ పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

భైంసారూరల్: 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినందుకు మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పీఏసీఎస్ డైరెక్టర్ చాకెటి లస్మన్న, భైంసా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనంతుల సంతోశ్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్తన్న, శ్రీనివాస్, గోపి, నవీన్ ఉన్నారు.